# జీతాల నుండి ఆదాయం

**1.**జీతంపై పన్ను విధింపుకు ఆధారం

**2.** జీతం నుండి ఆదాయాన్ని లెక్కించే పద్ధతి

- అలవెన్సులు
- పరిలబ్ధులు
- జీతం స్థానంలో వచ్చే లాభాలు
- ప్రావిడెంట్ ఫండ్లు
- జీతం నుండి మినహాయింపు పొందే ఆదాయాలు
- జీతం నుండి తగ్గింపులు
- సెక్షన్ **80C** కింద తగ్గింపులు

## **1.** జీతంపై పన్ను విధింపుకు ఆధారం

**1.1.** జీతం నుండి ఆదాయం శీర్షిక కింద కింది సెక్షన్లు ఉంటాయి.

సెక్షన్ **15 -** పన్ను విధింపు ఆదారం

సెక్షన్ **16 -** అనుమతించిన తగ్గింపులు:

(1) ప్రామాణిక తగ్గింపు

(2) వినోద పన్ను

(3) వృత్తి పన్ను

సెక్షన్ **17-** నిర్వచనాలు:

(1) జీతం (2) పెరికిపాజిట్లు

**(**3) జీతం స్థానంలో వచ్చే లాభాలు

**1. 2.** జీతం ముఖ్య లక్షణాలు:

జీతాల నుండి ఆదాయం అనే శీర్షిక కింద పన్ను విధించాలంటే ఆ ఆదాయంకు కొన్ని లక్షణాలు ఉండాలి. ఈ లక్షణాలు కనుక ఆ ఆదాయానికి లేకపోతే ఆ ఆదాయాన్ని ఈ శీర్షిక కింద చేర్చడానికి వీలు లేదు.

1. యజమాని - ఉద్యోగి సంబంధం : ఒక ఆదాయాన్ని ఈ శీర్షిక కింద చేర్చాలంటే దాన్ని చెల్లించే వ్యక్తికి, స్వీకరించే వ్యక్తికి మధ్య యజమాని ఉద్యోగి సంబంధం ఉండాలి. ఇది లేకపోతే యజమాని చెల్లించే మొత్తానికి ఈ శీర్షిక కింద పన్ను ఉండదు. ఉదాహరణకు, కంపెనీ డైరెక్టర్లు, ఒప్పందం ఉంటే తప్పించి, సాధారణంగా కంపెనీ ఉద్యోగులు కారు. అందువలన వారికి చెల్లించే ఫీజు లేదా కమీషన్ ‘ఇతర ఆదాయాలు’ అనే శీర్షిక కింద చేర్చవలసి

ఉంటుంది. అదే విధంగా పార్లమెంట్ లేదా శాసనసభ సభ్యులు ప్రభుత్వ ఉద్యోగులు కారు కాబట్టి వారు స్వీకరించే మొత్తాలు కూడా ఈ శీర్షిక కిందకు రావు.

**2.** యజమాని కాని వారి వద్ద నుండి స్వీకృతులు : అసెసీ తన ఉద్యోగరీత్యా గాని లేదా తన మామూలు విధులను నిర్వర్తించడం వలన గాని తన యజమాని కాని వారి వద్ద నుండి స్వీకరించే పరిలబ్ధులు (పెరిక్విజిట్లు) లేదా ఏ ఇతర ప్రతిఫలానికైనా జీతాల శీర్షిక కింద కాకుండా 'ఇతర వనరుల నుండి ఆదాయం' శీర్షిక కింద పన్ను విధించబడుతుంది. ఉదాహరణకు, విద్యాలయాలలో పనిచేసే అధ్యాపకులు పరీక్షాధికారులుగా ఇతర విద్యాలయాల నుండి స్వీకరించే ప్రతిఫలానికి ఇతర వనరుల నుండి ఆదాయం  శీర్షిక కింద పన్ను విధించబడుతుంది.

**3.**స్థూల జీతం : ఈ శీర్షిక కింద పన్ను విధించదగిన ఆదాయాన్ని లెక్కించేటపుడు అసెసీ స్వీకరించాల్సిన స్థూల జీతాన్ని లెక్కలోకి తీసుకోవాలి గాని అతను స్వీకరించిన నికర జీతాన్ని కాదు. అంటే సాధారణంగా, అతని మూలజీతం నుండి కొంత మొత్తం తగ్గించబడి (ఉదా. : ఆదాయం పన్ను, ప్రావిడెంట్ ఫండ్ మొదలైనవి) మిగిలింది మాత్రమే అతనికి ఇవ్వబడుతుంది. అయితే మనం ఈ శీర్షిక కింద మొతం ఆదాయాన్ని లెక్కించేటపుడు ఈ తగ్గింపులు ఇవ్వకముందు జీతాన్ని అంటే(స్థూల జీతాన్ని) తీసుకోవాలి.

**4.** వ్యక్తిగత అర్హతకు ఇచ్చే బహుమతులు : ఉద్యోగి సాధించిన అత్యుత్తమ విజయాలకు లేదా పనిమీద అతనికి ఉన్న శ్రద్ధకు ప్రతిఫలంగా యజమాని ఇచ్చే బహుమతులను ఆదాయంగా పరిగణించరాదు.

**5.** పన్ను లేని జీతం : ఉద్యోగి తన ఆదాయం మీద చెల్లించాల్సన ఆదాయం పన్నును వారి తరపున యజమానులే చెల్లిస్తారు. - దానిని పన్ను లేని జీతం అంటారు. ఈ శీర్షిక కింద ఆదాయం లెక్కింపులో యజమాని అతని తరపున చెల్లించిన పన్నును జీతానికి కలిపి ఆ మొత్తాన్ని పన్ను చెల్లించవలసిన స్థూల జీతంగా తీసుకోవాలి.

**6.** జీతం ప్రాప్తించే స్థలం : అసెసీకి భారతదేశంలో జీతం ప్రాప్తిస్తే దానిని అతడు ఎక్కడ స్వీకరించినా, అది భారతదేశంలో పన్ను విధించదగిన ఆదాయం అవుతుంది.

**7.** భాగస్తునిగా స్వీకరించిన జీతం : ఆదాయం పన్ను చట్టం కింద పన్ను నిర్ధారించబడే భాగస్వామ్య సంస్థ నుండి భాగస్తులకు వచ్చిన జీతం, కమీషన్ ఇతర ప్రతిఫలాలను జీతం నుండి ఆదాయం శీర్షిక కింద ఆదాయాలుగా పరిగణించరాదు. 'వ్యాపారం లేదా వృత్తి నుండి లాభాలు 'శీర్షిక కిందకు వస్తాయి.

## 2. జీతాల నుండి ఆదాయాన్ని లెక్కించడం

| వివరాలు | రూ. | రూ. |
|---|---|---|
| 1. జీతం<br>i .వేతనం | xxx<br>xxx | |

| | | |
|---|---|---|
| ii. వార్షికం లేదా పెన్షన్ | | |
| iii. గ్రాట్యూటీ | xxx | |
| iv. ఫీజు, కమీషన్, మొదలైనవి | xxx | |
| V. ముందుగా స్వీకరించిన జీతం (Advance salary) | xxx | |
| vi. గుర్తింపు పొందిన ప్రావిడెంట్ ఫండుకు 12 శాతానికి మించి యజమాని వాటా | xxx | |
| vii. గుర్తింపు పొందిన ప్రావిడెంట్ ఫండు నుండి వచ్చిన వడ్డీ - 9.5% నికి మించి | xxx | |
| ix. గుర్తింపు లేని ప్రావిడెంట్ ఫండ్ నుండి బదిలీ చేయబడిన నిల్వ | | |
| 2. అలవెన్సులు : | | |
| i.కరువు భత్యం | xxx | |
| ii. ఇంటి అద్దె అలవెన్సు, | Xxx | |
| iii.వినోద భత్యం | Xxx | |
| iv.ఇతర పన్ను విధించదగిన అలవెన్సులు | Xxx | |
| 3. (పెరిక్విజిట్లు) పరిలబులు: | | |
| i. ఉచిత గృహ వసతి విలువ | Xxx | |
| ii. ఇతర పెరిక్విజిట్లు | Xxx | |
| 4. జీతానికి బదులుగా స్వీకరించే లాభాలు (ఉద్యోగం నుండి తొలగించినందుకు చెల్లించే నష్టపరిహారం ప్రావిడెంట్ ఫండ్ నుండి చెల్లింపులు) | Xxx | |
| 5. స్థూల జీతం (1 + 2 + 3 + 4) | | **xxxx** |
| 6. తగ్గింపు : సెక్షన్ 16 కింద | | |
| (i) ప్రామాణిక తగ్గింపు | 50000 | |
| (ii) వినోద అలవెన్సు (ప్రభుత్వ ఉద్యోగులకు మాత్రమే) | Xxx | |
| (iii) వృత్తి పన్ను | Xxx | |
| 7. పన్ను విధించదగిన జీతం | | **xxx** |

**2.1 జీతం - నిర్వచనం :**

సెక్షన్ 17(1) ప్రకారం జీతంలో కింది ఆదాయాలు ఇమిడి ఉంటాయి:

1. వేతనాలు 2. వార్షికం లేదా పెన్షన్ 3. గ్రాట్యూటీ 4. ఏదైనా ఫీజు, కమీషన్,పెరిక్విజిట్లు, జీతం స్థానంలో వచ్చే లాభాలు 5. ముందుగా స్వీకరించిన జీతం.

**3.** అలవెన్సులు

అసెసీకి అతని యజమాని కొన్ని అలవెన్సులు కూడా ఇవ్వవచ్చు. ఎక్కువ జీవన ఖర్చును తట్టుకోవడానికి ఇవి వసు

రూపంలో లేదా సేవల రూపంలో గాక కేవలం నగదు రూపంలో మాత్రమే ఇవ్వబడతాయి.కొన్ని అలవెన్సులు పూర్తిగా పన్ను నుండి మినహాయించబడతాయి. కొన్ని పాక్షికంగా పన్నులకు గురవుతాయి.

మరికొన్ని అలవెన్సులు పూర్తిగా పన్నుకు గురవుతాయి.

**1.** కరువు భత్యం : పెరుగుతున్న జీవన వ్యయాన్ని తట్టుకోవడానికి కరువు భత్యాన్ని చెలిపారు. ఈ విధంగా స్వీకరించిన మొత్తం అలవెన్సుపై పన్ను ఉంటుంది. ఉచిత గృహ వసతి, ఇంటి అద్దె అలవెన్సు, ప్రావిడెంట్ ఫండ్ మొదలగు వాటి గణింపులో జీతానికి, కరువు భత్యాన్ని కింది విధంగా ఇస్తే కలపాలి. (a) సర్వీసు ప్రయోజనాల గణింపులో కరువు భత్యాన్ని తీసుకోవాలని ఇచ్చినపుడు, (b) పదవీ విరమణ ప్రయోజనాల గణింపులో కరువు భత్యాన్ని తీసుకోవాలని చెప్పినపుడు (c) ఉద్యోగ ఒప్పందం ప్రకారం కరువు భత్యం మూలజీతానికి కలపాలని చెబితే,(d) Dearness Pay అని ఇస్తే.

**2.** సిటీ కాంపెన్ సేటరీ  అలవెన్సు :నగరాల్లోని అధిక జీవన వ్యయాన్ని తట్టుకోవడానికి అక్కడ పనిచేసే ఉద్యోగులకు మాత్రమే ఈ అలవెన్సును ఇస్తారు. ఈ అలవెన్సు మొత్తం పన్నుకు గురవుతుంది.

3. కన్వేయన్సు అలవెన్సు : ఉద్యోగి ప్రయాణ ఖర్చుల నిమిత్తం, అంటే ఇంటి నుండి పనిచేసే స్థలానికి, మళ్ళీ తిరిగి ఇంటికి వెళ్ళడానికి ఈ అలవెన్సును ఇస్తారు. ఈ అలవెన్సు మొత్తాన్ని అసెసీ కనుక ఖర్చు చేస్తే అప్పుడు ఆ మొత్తం మీద పన్ను ఉండదు. అయితే ఇందులో కొంత భాగాన్ని మాత్రం ఖర్చు చెయ్యకపోతే ఆ భాగాన్ని పన్ను విధించదగిన మొత్తంగా పరిగణించి జీతానికి కలుపుతారు. ఒకవేళ అసెసీ సొంతవాహనం ఉండి, దాన్ని వ్యక్తిగత అధికార పనులకు రెండింటికి ఉపయోగిస్తుంటే అతను స్వీకరించే మొత్తం కన్వేయన్సు అలవెన్సు మీద పన్ను ఉండదు.

**4.** వినోద అలవెన్సు : సెక్షన్ 16(ii) : సాధారణంగా సంస్థలలోని పెద్ద ఉద్యోగులు తమ కార్యాలయాలకు వచ్చిన వినియోగదారులకు, ఇతరులకు కొన్ని సౌకర్యాలను, సేవలను అందించాల్సి ఉంటుంది. కాబట్టి ఆ ఖర్చుల నిమిత్తం యజమాని వారికి ఇచ్చిన మొత్తాన్ని వినోద భత్యం అంటారు. ఇందులో కొంత భాగానికి సెక్షన్ 16 (ii) కింద తగ్గింపు ఇవ్వబడుతుంది. అసెసీ స్వీకరించిన మొత్తం వినోద అలవెన్సు ముందుగా జీతానికి కలపాలి. అయితే సెక్షన్ 16(ii) కింద తగ్గింపు ఒక్క ప్రభుత్వోద్యోగులకు మాత్రమే ఇస్తారు. - కింది వాటిలో ఏది తక్కువైతే దానికి తగ్గింపు ఇవ్వాలి.

**(i)** స్వీకరించిన వినోద భత్యం **,** లేదా

**(ii)** జీతంలో **20%,** లేదా

**(iii)** సంవత్సరానికి రూ. **5,000;**

ఇక్కడ జీతం అంటే మూల జీతం మాత్రమే. ఏ విధమైన ఇతర మొత్తాలను కరువు భత్యంతో సహా (ఇది పదవీ విరమణ ప్రయోజనాల లెక్కింపులో భాగమైనప్పటికీ) కలుపరాదు. --

**5.** విదేశీ అలవెన్సు : విదేశాలలో ఉద్యోగం చేస్తున్న భారతీయ పౌరులకు భారత ప్రభుత్వం చెల్లించే అలవెన్స్ ను విదేశీ అలవెన్సు అంటారు. దాని మీద పన్ను ఉండదు. -

**6.** మెడికల్ అలవెన్సు : అసెసీ కుటుంబ సభ్యుల వైద్య ఖర్చుల నిమిత్తం యజమాని అలవెన్సు రూపంలో చెల్లించే మొత్తం మీద పన్ను ఉంటుంది.

**7.**ప్రత్యేక అలవెన్సులు **:**

i. రకాల అలవెన్సులు పన్నుకు గురికావు. అయితే వీటిలో ఖర్చు చేయని మొత్తాల మిద పన్ను విధించడం జరుగుతుంది.(a) సహాయకుని నియమించుకునేందుకు ఇచ్చే అలవెన్సు;

(b) యూనిఫారమ్ అలవెన్సు (c) రోజువారీ భత్యం

**ii.** విద్యా అలవెన్సు : ఈ అలవెన్సు నుండి ఉద్యోగి పిల్లలలోఒక్కొక్కరికి  నెలకు రూ. 100 చొప్పున, ఇద్దరు పిల్లలకు మాత్రమే, సెక్షన్ 10(14) కింద మినహాయింపు ఇవ్వబడుతుంది.

**iii.** హాస్టల్ అలవెన్సు : అలాగే ఉద్యోగి పిల్లలు హాస్టల్ లో ఉండి చదువుకుంటునపుడు వారి హాస్టల్ ఖర్చులకు యజమాని చెల్లించిన మొత్తంలో ఒక్కొక్కరికి నెలకు రూ.300 వరకు, ఇద్దరు పిల్లలకు మాత్రమే, మినహాయిగా ఇవ్వబడుతుంది.

**iv.** ప్రత్యేక పరిహార భత్యం (Special Compensatory allowance):ట్రైబల్ ఏరియా, షెడ్యూల్డ్ ఏరియాలలో ఉన్న ఉద్యోగులకు అలవెన్సు కింద నెలకు రూ 200 మినహాయించబడుతుంది.

v. ప్రయాణ భత్యం (Transport Allowance) : ఉద్యోగికి లభించిన రవాణా అలవెన్సు మీద పూర్తిగా పను విధించబడుతుంది. అయితే ఉద్యోగి కనుక అంగవైకల్యం కలిగిన వారైతే నెలకు రూ. 3,200 వరకు మినహాయింపు లభిస్తుంది.

**vi.** ఇంటి అద్దె అలవెన్సు **:** సెక్షన్ 10(13A): ఉద్యోగులు తాము ఉంటున్న ఇంటి అద్దెను భరించడానికై యజమానులు చెల్లించే అలవెన్సును ఇంటి అద్దె అలవెన్సు అంటారు. ఈ అలవెన్సు మొత్తం ప్రాంతాలని బట్టి మారుతుంటుంది. ఈ అలవెన్సులో పన్ను నుండి మినహాయించే భాగాన్ని కింది విధంగా లెక్కిస్తారు.

(a) అసెసీ స్వీకరించిన ఇంటి అద్దె అలవెన్సు

(b) అసెసీ ఇంటికి చెల్లిస్తున్న అద్దె, జీతంలో 10 శాతం కన్నా ఎక్కువగా ఉంటే, ఆ ఎక్కువగా ఉన్న మొత్తం (చెల్లించిన అద్దె - జీతంలో 10 శాతం)

(c) గృహం కనుక ముంబాయి, కోలకత్తా, ఢిల్లీ, చెన్నై నగరాలలో ఉంటే జీతంలో 50 శాతం (ఇతర ప్రదేశాలలో ఉంటే 40 శాతం) ఈ మూడింటిలో ఏది తక్కువైతే దానికి పన్ను నుండి మినహాయింపు ఉంటుంది. మిగిలిన మొత్తం మీద పన్ను విధించబడుతుంది.

1. అయితే అసెసీ తన సొంత ఇంటిలోగాని లేదా అద్దె చెల్లించనవసరం లేని ఇంటిలో గాని నివసిస్తూ ఇంటి అద్దె _ అలవెన్సును స్వీకరిస్తుంటే మాత్రం మొత్తం అలవెన్సు మీద పన్ను ఉంటుంది. మినహాయింపు ఏమీ ఉండదు. 2. ఇక్కడ జీతం అంటే మూలజీతం మాత్రమే. (పదవీ విరమణ ప్రయోజనాలు లెక్కింపులోకి తీసుకుంటే మాత్రం కరువు భత్యాన్ని కలుపుతారు). ఇతర అలవెన్సును కలుపరాదు. 3. టర్నోవరు మీద స్థిరమైన రేటు ప్రకారం కమీషన్ ఇస్తే దానిని కూడా జీతానికి కలపాలి.

ప్రావిడెంట్ ఫండ్లు **(**భవిష్య నిధి):

ఇందులో ఉద్యోగి భవిష్యత్తు కోసం కొంత మొత్తాన్ని విధిగా పొదుపు చెయ్యమని కోరడం జరుగుతుంది. ప్రావిడెంట్ ఫండ్లను నాలుగు రకాలుగా వర్గీకరించవచ్చు.

**1.** శాసనాత్మక ప్రావిడెంట్ ఫండ్ **:** ప్రావిడెంట్ ఫండ్ చట్టం, 1925 కింద నిర్వహించబడే నిధిని శాసనాత్మక ప్రావిడెంట్ ఫండ్ అంటారు. సాధారణంగా ఇది ప్రభుత్వ, పాక్షిక ప్రభుత్వ ఉద్యోగులకు వర్తిస్తుంది. ఉదా. : రైల్వేలు, రిజర్వు బాంకు, విశ్వవిద్యాలయాలు, స్థానిక సంస్థలు, భీమా కంపెనీలు మొదలైనవి. ఈ ఫండ కు సంబంధించిన ఆదాయం పన్ను నియమాలు కింది విధంగా ఉంటాయి.

(a) ఉద్యోగి వాటా అతని జీతంతో కలిసి ఉంటుంది కాని తరువాత సెక్షన్ 80C కింద దానికి తగ్గింపు లభిస్తుంది. (b) యజమాని వాటా మొత్తాన్ని పన్ను నుంచి మినహాయిస్తారు. కాబట్టి అసెసీ జీతానికి ఏమీ కలపనవసరం లేదు. (C) ఫండ్ ఖాతాలో ఉన్న మొత్తం మీద వచ్చిన వడ్డీకి కూడా మినహాయింపు ఉంది. కాబట్టి వడ్డీని అసెసీ జీతానికి కలపరాదు. (d) ఉద్యోగ విరమణానంతరం, అసెసీకి చెల్లించే మొత్తం మీద కూడా పన్ను ఉండదు.

అంటే ఈ ఫండు కోసం జమ అయ్యే మొత్తానికి పన్ను మినహాయింపు తగ్గింపు లభిస్తుంది.

**2** గుర్తింపు పొందిన ప్రావిడెంట్ ఫండ్ **:** ఆదాయం పన్ను కమీషనర్ చేత గుర్తింపు పొందిన ఫండ్లను గుర్తింపు పొందిన ప్రావిడెంట్ ఫండ్లు అంటారు. ఈ ఫండ్ సాధారణంగా బాంకులు, ప్రైవేటు రంగంలోని వర్తక, వ్యాపార, పారిశ్రామిక సంస్థలు మొదలైన సంస్థలకు వర్తిస్తుంది. దీనికి సంబంధించిన ఆదాయం పన్ను చట్టంలోని నిబంధనలను ఇప్పుడు చూద్దాం.

| | **1.** శాసనాత్మక ప్రావిడెంట్ ఫండ్ | **2.** గుర్తింపు పొందిన ప్రావిడెంట్ ఫండ్ | **3.** గుర్తింపు లేని ప్రావిడెంట్ ఫండ్ |
|---|---|---|---|

| | | | |
|---|---|---|---|
| యజమాని వాటా | పన్ను నుండి పూర్తిగా మినహాయించబడుతుంది | ఉద్యోగి జీతంలో 12% వరకు పన్ను నుండి మినహాయించబడుతుంది | పన్ను నుండి పూర్తిగా మినహాయించబడుతుంది |
| ఉద్యోగి వాటా | సెక్షన్ 80C కింద<br>తగ్గింపుకు అర్హత ఉంటుంది | సెక్షన్ 80C కింద<br>తగ్గింపుకు అర్హత ఉంటుంది | తగ్గింపు ఉండదు |
| జమ అయిన వడ్డీ | పన్ను నుండి పూర్తిగా మినహాయించబడుతుంది | 9.5% వరకు పన్ను నుండి మినహాయించబడుతుంది | పన్ను నుండి పూర్తిగా మినహాయించబడుతుంది |
| పదవీ విరమణ సమయంలో ఒకేసారి వచ్చే మొత్తం | పన్ను నుండి పూర్తిగా మినహాయించబడుతుంది | పన్ను నుండి పూర్తిగా మినహాయించబడుతుంది | ఉద్యోగి వాటా మినహాయించబడుతుంది. యజమాని వాటా,దాని మీద వడ్డీ, 'జీతంశీర్షిక' కింద పన్నుకుగురవుతాయి. ఉద్యోగి వాటా మీద వచ్చిన వడ్డీ, 'ఇతర.<br>వనరుల నుండి ఆదాయం శీర్షిక'<br>కింద పన్ను విధించబడుతుంది. |

జీతం నిర్వచనం : ఇక్కడ జీతం అంటే మూల జీతం+ కరువు భత్యం(పదవి విరమణ సమయంలో కలపాలని ఉంటే) + కమిషన్ (టర్నోవర్‌పై నిర్దిష్ట శాతం).

**4.** పబ్లిక్ ప్రావిడెంట్ ఫండ్ : వ్యక్తిగతమైన చిన్న చిన్న పొదుపు మొత్తాలను సేకరించడానికి పబ్లిక్ ప్రావిడెంట్ ఫండ్ చట్టం, 1968 కింద ప్రభుత్వం పబ్లిక్ ప్రావిడెంట్ ఫండ్ పథకాన్ని ప్రవేశపెట్టింది.

కనిష్టంగా రూ. 500, గరిష్టంగా రూ.1,50,000 వరకు డిపాజిట్ చేసుకోవచ్చు. ఇందులో సభ్యులుగా ఎవరైనా చేరవచ్చు. వారు జమ చేసిన అర్హత మొత్తానికి సెక్షన్ 80C కింద తగ్గింపు లభిస్తుంది.

### గ్రాట్యూటీ : సెక్షన్ **10(10) :**

పదవీ విరమణ సమయంలో ఉద్యోగికి లేదా అతని మరణానంతరం అతని కుటుంబ సభ్యులకు యజమాని గ్రాట్యూటీని చెల్లిస్తారు. ఈ విధంగా అసెసీ స్వీకరించే గ్రాట్యూటీకి అతని తరగతిని బట్టి మినహాయింపు లభిస్తుంది. ఇందుకోసం ఉద్యోగులను మూడు తరగతులుగా విభజించడం జరిగింది.

**(ఎ)** ప్రభుత్వోద్యోగులు : ప్రస్తుత ప్రభుత్వోద్యోగులకు రూ. 20 లక్షల వరకు గ్రాట్యూటీ లభిస్తుంది. ఆ లభించిన మొత్తానికి పన్ను నుండి పూర్తిగా మినహాయింపు లభిస్తుంది**.**

**(బి)** గ్రాట్యూటీ చెల్లింపు చట్టం, **1972** కింద గ్రాట్యుటీ స్వీకరించే ఉద్యోగులు **:**

ఉద్యోగులు స్వీకరించే గ్రాట్యుటీలో కింద వాటిలో ఏది తక్కువైతే దానికి మినహాయింపు ఇచ్చి, మిగిలిన మొత్తం మీద పన్ను విధించడం జరుగుతుంది. (i) వాస్తవంగా స్వీకరించి గ్రాట్యూటీ (ii) సర్వీసు పూర్తి చేసిన ప్రతి సంవత్సరానికి 15 రోజుల జీతం (సీజనల్ సంస్థలైతే 7రోజులు) - సర్వీసు 6 నెలల కన్నా ఎక్కువగా ఉంటే దాన్ని పూర్తి సంవత్సరంగా లెక్కించాలి. (ii) శాసనాత్మక పరిమితి రూ.20 లక్షలు

-ఇక్కడ జీతం అంటే చివరిసారి అందుకుంటున్న జీతం (కరువు భత్యంతో కలిపి).

జీతం నుండి వచ్చే ఆదాయం నుండి తగ్గింపులు **(**సె. **16):**

**1.**వినోదపు భత్యం :స్వీకరించిన వినోదపు భత్యంకు ప్రభుత్వ ఉద్యోగులకు మాత్రమే మినహాయింపు లభిస్తుంది. కింది వాటిలో తక్కువ మొత్తానికి మినహాయింపు లభిస్తుంది.

1. వాస్తవంగా స్వీకరించిన వినోద భత్యం
2. మూల జీతంలో 20%
3. రూ.5000

**2.** ప్రామాణిక తగ్గింపు**:** ఒక ఉద్యోగి ఇప్పుడు మొత్తం ఆదాయం నుండి 50,000 రూపాయల తగ్గింపును క్లెయిమ్ చేయవచ్చు,

**3.**వృత్తి పన్ను : ప్రొఫెషనల్ టాక్స్ వాణిజ్యం, ఉపాధి లేదా వృత్తి వంటి మాధ్యమాల ద్వారా జీవనం సంపాదించే ప్రతి వ్యక్తి దీనిని చెల్లించాలి. మొత్తం తగ్గింపును క్లెయిమ్ చేయవచ్చు.

*********************************************